APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | బుధవారం 16 సెప్టెంబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 78 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-




### ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణపై

## ఈసీ ఫోకస్

- ఈ నెల 22న వార్డుల వారీగా ఓటర్ల జాబితా
- రాష్ట్రంలో 12 నగరపాలికలు, 29 పురపాలికల్లో ఓటర్ల జాబితా తయారీకి ఎస్ఈసీ కసరత్తు పూర్తి
- ఈ మేరకు 2 ప్రత్యేక నోటిఫికేషన్లపై ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా సంతకాలు
- పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు

### శ్రీవారిసేవలో

## సీఎం చంద్రబాబు

- తిరుమలలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు
- తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాల వేళ శ్రీవారికి సీఎం చంద్రబాబు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు
- కుటుంబసభ్యులతో కలిసి ఆయన తిరుమలకు తరలివచ్చారు
- సీఎం హోదాలో 16వ సారి ఆయన తిరుమలేశుడికి పట్టువస్త్రాలు సమర్పించారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా నిలిచి, అభివృద్ధిలో ముందుండేలా స్వామివారు ఆశీస్సులు అందించాలి
- శ్రీవారి సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**అమరావతి**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇవాళ సాయంత్రం 6.21 గంటల నుంచి 6.35 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళ వాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన శ్రీ అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, - మిగతా3లో



### మనం ఇంకా సిద్ధం కాలేదు..

## ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

- బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు
- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- ఏఐపై ఆందోళన వ్యక్తం చేసిన ఎలాన్ మస్క్, శామ్ ఆల్ట్‌మన్
- సమానత్వం కోసం ఏఐపై 1 బిలియన్ డాలర్లు కేటాయించిన గేట్స్ ఫౌండేషన్

## మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని కన్నుమూత

- మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ కన్నుమూశారు
- విశాఖలో నేడు గుండెపోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు
- జగన్ హయాంలో డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.





## పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి




## యూపీఐ పై వడ్డన!

- ఉచిత లావాదేవీల విధానానికి కేంద్రం చెల్లుచీటీ.. వ్యాపారులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధింపు
- వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ. 2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం చార్జీ
- రూ. 75 వేలు మించిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ గరిష్ఠంగా రూ. 300గా ఖరారు
- రైల్వే, టెలికం, బీమా, ఇంధన రంగాలకు రూ. 2 వేలకుపైగా జరిపే చెల్లింపులపై రూ. 5 చార్జీ
- వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ లావాదేవీలు, చిరు వ్యాపారులకు మాత్రం ఉచితం
- ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయరాదని.. వ్యాపారులే భరించాలని స్పష్టీకరణ
- అక్టోబర్ 15 నుంచి అమల్లోకి.. కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్

### కోచింగ్ కేంద్రాలు రాజకీయ కుట్రలకు

## వేదిక కాకూడదు




- కోచింగ్ కేంద్రాల్లో నిబంధనల ఉల్లంఘనలను సహించబోం
- అభ్యర్థులను రాజకీయ ఆందోళనలకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు
- కోచింగ్ కేంద్రాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు
- నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలి
- ముఖ్యంగా జీవో నెంబరు 9లోని నిబంధనలకు అనుగుణంగానే సంస్థల నిర్వహణ ఉండాలి

**అమరావతి**

పోటీ పరీక్షల కోచింగ్ ముసుగులో రాజకీయ ఆటలు సాగితే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రాజకీయ ప్రేరేపిత ఆందోళనలకు కోచింగ్ కేంద్రాలు అడ్డాగా మారొద్దని సీఎం స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్టపరంగా కొరడా ఝుళిపించాలని అధికారులను ఆదేశించారు. ఈ వ్యవహారంపై సమీక్ష నిర్వహించిన సీఎం కోచింగ్ కేంద్రాల కార్యకలాపాలపై క్షేత్రస్థాయిలో నిఘా పెంచాలని స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులను కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థలు తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అభ్యర్థులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న వ్యవహారంపై అధికారులు సీఎంకు వివరించారు. పరీక్షల కోసం శిక్షణ పొందాల్సిన యువతను రాజకీయ కార్యక్రమాల్లోకి లాగడం - మిగతా3లో



## పాక్‌కు ఇలాంటి బిమ్మిక్కులు కొత్తేం కాదు

- మసూద్ అజర్ రివార్డ్‌పై భారత్?
- జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్‌పై రూ.70 లక్షల బహుమతి ప్రకటించిన పాక్
- ఇలాంటి ప్రకటనలు గతంలోనూ చూశామన్న భారత్
- ఉగ్రవాదంపై పాక్ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ



## మోదీ మళ్లీ రాజీపడ్డారు

- అమెరికా ఒత్తిడికి లొంగిపోయారు
- యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఐ చార్జీల విషయంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- రూ.2 వేల వరకు యూపీఐ లావాదేవీలకే ఫీజు మినహాయింపు ఎందుకని ఖర్గే ప్రశ్న
- అమెరికా ఒత్తిడికి మోదీ తలొగ్గారన్న రాహుల్

# తెలుగు స్వరం
సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


## తాగునీటిపై... నిరంతరం నిఘా ఉంచండి..!!

....తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి: మంత్రి సవితమ్మ

....ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

....నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు ఉండకూడదు

....నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి మంత్రి సవిత



## లోకల్ ఫైట్‌కు సిద్ధం కండి..!!

.... కూటమి వైఫల్యాలను ప్రశ్నిద్దాం..!!

....స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.

.... మడకశిర విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు







**మడకశిర, సెప్టెంబర్ 15 తెలుగు స్వరం**

పట్టణంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఐడీ కార్డుల పంపిణీకి సంబంధించిన విస్తృత స్థాయి సమావేశాన్ని మడకశిర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిం చారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలా?**

ఈ సందర్భంగా ఎస్.ఎల్. ఈరలక్కప్ప మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. యువత, విద్యార్థులు, రైతులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ సమన్వయకర్తగా ప్రజల తరఫున ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం తమ బాధ్యత అని అన్నారు. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతున్న ప్రతిపక్ష నాయకులపై కూటమి నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టి వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గతంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించినప్పుడు కూడా కొంతమంది కూటమి నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగారని అన్నారు. త్వరలోనే వారి వ్యవహారాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలి స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత జబలోపేతం చేయాలని ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో మంచి అభ్యర్థులను ఎంపిక చేసి, వారి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు.పార్టీ కార్యకర్తల కోసం ఐడీ కార్డుల పంపిణీ చేపట్టబోతున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు అందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కూటమి ప్రభుత్వానికి భయపడకుండా సమిష్టిగా పనిచేయాలని అన్నారు. 2029లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమే మనందరి లక్ష్యమని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, 2029లో వైఎస్సార్‌సీపీ - మిగతా3లో

## బేస్ బాల్‌లో స్టేట్ లెవెల్ కి..

## లోకల్ నుంచి స్టేట్ కి..!!

జిల్లాలో ఘనంగా ముగిసిన 8వ సీనియర్ స్టేట్ లెవెల్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్

.పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.



**పుట్టపర్తి,సెప్టెంబర్,15: సీమ వార్త.**

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని రామ్ లక్ష్మణ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 8వ సీనియర్ స్టేట్ లెవల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్ (పురుషులు ఽ మహిళలు) పోటీలు అత్యంత అట్టహాసంగా, క్రమశిక్షణతో ముగిశాయి.

సెప్టెంబర్ 12 నుండి 14 వరకు నిర్వహించాల్సి ఉన్న ఈ పోటీలకు మొత్తం 44 జట్లు హాజరు కావడంతో, పోటీలను మరో రోజు పొడిగించి 12 నుండి 15వ తేదీ వరకు నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో లీగ్, క్వార్టర్ ఫైనల్ మరియు నాకౌట్ మ్యాచ్‌లను అనుకున్న సమయానికి సక్రమంగా పూర్తి చేశారు.ఈ ముగింపు వేడుకల్లో శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

విజేతల వివరాలు

**పురుషుల విభాగం:** ప్రథమ స్థానం: నంద్యాల జిల్లా

ద్వితీయ స్థానం: శ్రీకాకుళం జిల్లా

తృతీయ స్థానం: విజయనగరం జిల్లా

మహిళల విభాగం:

ప్రథమ స్థానం: శ్రీకాకుళం జిల్లా

ద్వితీయ స్థానం: నెల్లూరు జిల్లా

తృతీయ స్థానం: పల్నాడు జిల్లా

క్రీడా కోటా రిజర్వేషన్ పై హర్షం: - మిగతా3లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

**పెనుకొండ సెప్టెంబర్ 15 తెలుగు స్వరం:**



పెనుకొండ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర చేనేత మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మంగళవారం ప్రజా వినతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి తమ సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు అందజేసిన వినతిపత్రాలను మంత్రి సవిత స్వయంగా స్వీకరించి, ఒక్కొక్కరి సమస్యను ఓపికగా విని వివరాలు తెలుసుకున్నారు. వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ, భూ సమస్యలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తెలిపిన సమస్యలపై సంబంధిత అధికారులతో మంత్రి అక్కడికక్కడే మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన బాధ్యత అని మంత్రి సవిత పేర్కొన్నారు.

ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంపై నిరంతరం సమీక్ష చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు .ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేసేలా ఇటువంటి ప్రజా వినతుల కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని మంత్రి సవిత తెలిపారు.

# ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణపై ఈసీ ఫోకస్

ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలని తెలిపారు. 2026 జనవరి 1ని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా రూపకల్పన చేయాలని సూచించారు.

మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి కావడంతో అక్కడ సెప్టెంబర్ 3 నాటికే ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయింది. అలాగే ఏపీలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తైన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబర్ 14 నుంచి 17 మధ్య పూర్తి కానున్నందున - ఆయా చోట్ల ఓటర్ల జాబితా ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సెప్టెంబర్ 13న ఎన్నికల సంఘానికి లేఖ రాశారు.




రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని ఎస్?ఈసీ పరిశీలించింది. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 22ను ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. తాజా ఓటర్ల జాబితాల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధమవుతోంది. మేయర్లు, పురపాలక ఛైర్మన్లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేయడానికి సర్కార్?కి మరింత మార్గం సుగమం కానుంది. సంబంధిత కార్పొరేషన్ కమిషనర్లు , మున్సిపల్ కమిషనర్లు ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## అయోధ్య రామాలయ నిర్మాణం భూమి పూజకి మంత్రి సవితమ్మ కి ఆహ్వానం



**సోమందేపల్లి సెప్టెంబర్ 15 తెలుగు స్వరం:** మండల కేంద్రంలోని మారుతి నగర్ లోని టీటీడీ నిధులతో శ్రీ అయోధ్య రామాలయం నిర్మాణం భూమి పూజకి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ను హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మారుతీనగర్ కాలనీవాసులు ఆహ్వానించారు. ఈ నెల 20 న ఉదయం 9:30 నిమిషాలకు భూమి పూజ కార్యక్రమంనిర్వహిస్తున్నామని శ్రీ అయోధ్య రామాలయం భూమి పూజ కార్యక్రమంలో మంత్రి సవితమ్మను పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు . ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి కృషి చేసిన మంత్రిని కాలనీ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, భాను కీర్తి, పెద్దకోడిపల్లి నాగప్ప, ఈడిగ నరసింహప్ప, చింతా రామాంజనేయులు, పెదకోడిపల్లి నరసింహమూర్తి, పూజారి మురళి, శ్రీరాములు, భాస్కర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## గుడి దొంగలకు సంకెళ్లు..!!

**....కళ్యాణదుర్గం రూరల్ పోలీసుల నిఘాకు చిక్కిన ఆలయ దొంగల ముఠా.**

**--రూ.40 లక్షల విలువైన 21 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం..**

**--ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్.**

**-- కళ్యాణదుర్గం రూరల్ పోలీసులకు ఎస్పీ ప్రశంసలు**




**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 15, తెలుగు స్వరం.** దేవాలయాలే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా ఆటను కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు కట్టించారు. ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించి, సీసీ కెమెరాలపై స్ప్రే చేసి దృశ్యాలను బ్లర్ చేయడం, డీవీఆర్‌లను ఎత్తుకెళ్లడం వంటి పద్ధతులతో ఆధారాలు మిగలకుండా జాగ్రత్తలు తీసుకున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.40 లక్షల విలువైన 21 కిలోల వెండి ఆభరణాలు, కరిగించిన వెండి ముద్దలు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.మంగళవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు. కురపాటి సాయికుమార్ (27), కనుముక్కల చాంద్‌బాషా (29), గుండప్పగారి సూదం (32)లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని తాళం వేసిన దేవాలయాలను గుర్తించి, ఎవరూ లేని సమయంలో చోరీలకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు.

కంబదూరు పరిధిలోని రాంపురం మారెమ్మ ఆలయంలో సీసీ కెమెరాలను ధ్వంసం చేసి చోరీ చేసిన ఘటనపై నమోదైన కేసు దర్యాప్తులో పోలీసులు ముఠా నేరశైలిని గుర్తించారు. ఆ కేసును ఆధారంగా చేసుకుని ఆలయ దొంగలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయి సమాచారం, నిఘా ఆధారాలను అనుసంధానిస్తూ సాగించిన దర్యాప్తులో ముఠా సభ్యుల కదలికలపై పోలీసులకు కీలక సమాచారం లభించింది. దీంతో కంబదూరు చెక్‌పోస్ట్ వద్ద ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా వరుస ఆలయ చోరీల వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. కంబదూరు, బ్రహ్మసముద్రం, శెట్టూరు, పామిడి, బుక్కరాయసముద్రం, రామగిరి-నసనకోట ముత్యాలమ్మ ఆలయం, రొద్దం ప్రాంతాలతో పాటు కర్ణాటకలోని తుమకూరు జిల్లా కొరటగెరె, క్యాససంద్ర పరిధుల్లో జరిగిన మొత్తం తొమ్మిది ఆలయ చోరీ కేసులను ఛేదించినట్లు వెల్లడించారు. దేవతా విగ్రహాలకు అలంకరించిన వెండి ఆభరణాలు, ప్రతిమలను అపహరించి వాటిని కరిగించి విక్రయించేవారని పోలీసులు తెలిపారు. అరెస్టయిన సాయికుమార్, చాంద్‌బాషాలకు గతంలోనే పలు కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సింగనమల పరిధిలో రెండు, నార్పల, అనంతపురం రూరల్, గార్లదిన్నె, బీకేఎస్ పరిధుల్లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం ఆరు పాత కేసులు ఉన్నట్లు తెలిపారు. మూడో నిందితుడు సూదంపైనా పాత కేసులు ఉన్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో రూరల్ సీఐ నీలకంటేశ్వర, కంబదూరు ఎస్సై లోకేష్ ఆధ్వర్యంలో ఏఎస్సై గంగాధర్, కానిస్టేబుళ్లు ఖాజా, మహేష్, ప్రసాద్, మోహన్‌కృష్ణ, రామానాయుడు, హరీష్‌లతో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. పక్కా సమాచారంతో ఈ బృందం నిందితులను పట్టుకుంది. దేవాలయాల భద్రతకు, ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలను సహించేది లేదని ఎస్పీ జగదీష్ స్పష్టం చేశారు. ఎంతటి నేర ముఠా అయినా చట్టం ముందు తలవంచాల్సిందేనన్నారు. కేసును ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

## తాగునీటిపై... నిరంతరం నిఘా ఉంచండి..!!







**పెనుకొండ సెప్టెంబర్ 15 తెలుగు స్వరం :** పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ నియోజకవర్గ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ఎంపీడీఓలతో ఇతర అధికారులతో తాగునీటి సరఫరాపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలు, కాలనీలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, భూగర్భ జలాలు పడిపోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టి తాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో బోర్లు, నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి అవసరమైన చోట్ల ప్రత్యామ్నాయ నీటి వనరులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పనిచేయని బోర్లను వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి మండలంలో తాగునీటి సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి కొరత ఏర్పడకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు

**-- భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు**






**సోమందేపల్లి సెప్టెంబర్, తెలుగు స్వరం:** విఘ్నాలను తొలగించి, శుభాలు, సుఖసంతోషాలుట్ ప్రసాదించే విఘ్నేశ్వరుడైన వినాయక చవితి వేడుకలను మండల వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మహా గణపతిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళహారతి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వినాయక మండపాల వద్ద భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రంగేపల్లి లో రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, సాయినగర్ లో బీజేపీ యువనాయకులు పార్థసారథిరెడ్డి, దుర్గానగర్ లో టీడీపీ నాయకులు సీసీ హరి దంపతులు, డీఎల్ రోడ్డులో వైసీపీ నాయకులు డీసీ అశోక్ లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన పండుగన్నారు. ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా ముందుగా విఘ్నేశ్వరుడిని పూజించడం ఆనవాయితీగా వస్తోందని, విద్య, జ్ఞానం, ఐశ్వర్యం, విజయాలను ప్రసాదించే దేవుడిగా గణేశుడిని భక్తులు కొలుస్తారని పేర్కొన్నారు.

## బేస్ బాల్ లో స్టేట్ లెవెల్ కి.. లోకల్ నుంచి స్టేట్ కి..!!



**-మొదటిపేజీ తరువాయి**

క్రీడాకారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని క్రీడా కోటా కింద 3 శాతం రిజర్వేషన్ కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి బేస్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, ఈ విద్యా సంవత్సరంలో భారత ప్రభుత్వ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ విభాగం నుండి అనుమతులు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి (ఇూఇూ) కిషోర్ ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సమకోటి ఆదినారాయణ, డాక్టర్ తిరుపతి ఇంద్ర, గోకుల్ సూపర్ బజార్ అధినేత లోచర్ల విజయ భాస్కర్ రెడ్డి, రామ్ లక్ష్మణ్, టీడీపీ బోయ కన్వీనర్ బోయ రామాంజనేయులు, బిల్డర్ రమేష్, తోట్ల గంగాధర్, రాష్ట్ర బేస్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, సీఈవో మాధవరావు, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, వైస్ ప్రెసిడెంట్ రామచంద్రనాయక్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ నాయుడు, వరల్డ్ డిసేబుల్డ్ డెవలప్మెంట్ ట్రస్ట్ సెక్రటరీ అనురాధ, వివిధ జిల్లాల కార్యదర్శులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల రెన్యూవల్‌పై లైసెన్సుదారులకు అవగాహన కార్యక్రమం.



**మడకశిర, సెప్టెంబర్ 15 (తెలుగు స్వరం ):** మద్యం దుకాణాల రెన్యూవల్ ప్రక్రియపై ఏ4 షాప్ లైసెన్సుదారులకు మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అవగాహన కల్పించారు. అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పుట్టపర్తి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలో ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. మురళీ కిషోర్ మాట్లాడుతూ, ఓపెన్ కేటగిరీ కింద మద్యం దుకాణాల రెన్యూవల్ ఫీజు, లైసెన్స్ ఫీజు చెల్లింపు, ఇతర నిబంధనలను లైసెన్సుదారులకు వివరించారు. రెన్యూవల్‌కు అవసరమైన రుసుమును ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ లేదా హైబ్రిడ్ విధానాల్లో ప్రభుత్వానికి చెల్లించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా రెన్యూవల్‌కు దరఖాస్తు చేసుకోని లేదా ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజును సకాలంలో చెల్లించని దుకాణాల లైసెన్సులను రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. అటువంటి దుకాణాల స్థానంలో ఈ నెల 22వ తేదీ నుంచి కొత్త మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. మురళీ కిషోర్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం. శంకర్, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మద్యం దుకాణాల లైసెన్సుదారులు పాల్గొన్నారు.

## గడువు ముగుస్తోంది ... ధ్రువీకరణ కరువైంది

**8 గ్రామాలకు లేని వీఆర్వోలు.. పెండింగ్ లో క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు**




**తాడిపత్రి, సెప్టెంబర్ 15 తెలుగు స్వరం.** రేపటితో వృద్ధాప్యం, వితంతు, వికలాంగులు వంటి సామాజిక పింఛన్ల దరఖాస్తుకు ప్రభుత్వం విధించిన గడువు ముగుస్తుంది. దరఖాస్తులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు దరఖాస్తుదారులు వ్యయ ప్రయాసలకోర్చి సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. బాధితులకు ధ్రువీకరణ కరువు ఏర్పడుతోంది. తాడిపత్రి మండలంలో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్న పేదలు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలోని వీరాపురం, హుసేన్ పురం, జంబులపాడు, చాలవారిపల్లి 4 గ్రామాలకు రెగ్యులర్ వీఆర్వోలను నియమించలేదు. మరో 4 గ్రామాలైన వంగానూరు, బొందలదిన్నె, వేంకటంపల్లి, సజ్జలదిన్నె గ్రామాలకు కేవలం ఇన్-చార్జి వీఆర్వోలతో నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల మంజూరుకు ఈ నెల 6 నుండి 16 వరకు గడువు ఇవ్వగా, పెన్షన్ కు క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయడంతో పేదలు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే గ్రామాల్లో వీఆర్వోలు లేకపోవడంతో వాటి ధ్రువీకరణ జరగక సర్టిఫికెట్లు పెండింగ్ లోనే ఉండిపోయాయి. రేపే ఆఖరి గడువు కావడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. “5 రోజుల నుండి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాము.. వీఆర్వో లేడని చెబుతున్నారు.. రేపే లాస్ట్ డేట్ అంటే మా పరిస్థితి ఏంటి?” అని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ వివరణ: దీనిపై వివరణ కోసం తహసీల్దార్ ను సంప్రదించగా.. “సిబ్బంది తక్కువగా ఉన్నారు.. ప్రస్తుతం ఇన్-చార్జిలతో నెట్టుకొస్తున్నాము.. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు వీఆర్వోలను నియమించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అయినప్పటికీ గడువు ముగిసేలోపు సర్టిఫికెట్లను మంజూరు చేసి, పెన్షన్ గడువును పొడిగించాలని ప్రజలు కోరుతున్నారు.

## లోకల్ ఫైట్ కు సిద్ధం కండి..!!

**-మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు అవసరమైన సహాయ సహకారాలను పార్టీ తరఫున అందిస్తామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.టి. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్ఈసీ మెంబర్ గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర వాక్కలిగ అధ్యక్షుడు రంగే గౌడ్, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ జి.బి. శివకుమార్, రాష్ట్ర ఆర్టీఐ కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర మహిళా నాయకురాలు భారతి రెడ్డి, మండల కన్వీనర్లు శ్రీరాములు, ఓం కుమార్, త్రిలోక్, శ్రీనివాసులు, సంతోష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, సత్యసాయి జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నరసింహ, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు నగేష్, తాలూకా యువజన విభాగం అధ్యక్షుడు శేషాద్రి, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను, రఘు, హరి, జబీఉల్లా ,తదితరులు పాల్గొన్నారు.

## మావుటూరులో రోడ్డు, డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**పెనుకొండ సెప్టెంబర్ 15 తెలుగు స్వరం:** పెనుకొండ మండలం మావుటూరు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద దశాబ్దాలుగా రోడ్డు సదుపాయం లేక బురదమయంగా మారడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్లగా, ఆమె తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అలాగే గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తున్న విషయాన్ని గుర్తించి డ్రైనేజీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి సవిత ఆదేశాల మేరకు టీడీపీ మండల నాయకులు, గ్రామపంచాయతీ నాయకులు మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ రూరల్ కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, కేశవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.

## -వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఎస్.ఎల్. ఈరలక్కప్ప పిలుపు.

మడకశిర, సెప్టెంబర్ 15 ( తెలుగు స్వరం): స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్‌సీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మడకశిర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. స్థానిక పట్టణంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా సమన్వయకర్త ఈరలకప్ప మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. యువత, విద్యార్థులు, రైతులు, మహిళల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షంగా ప్రశ్నించడం తమ బాధ్యత అని, అయితే ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు.





స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి వార్డులో బలమైన అభ్యర్థులను ఎంపిక చేసి వారి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలందరికీ ఐడీ కార్డులు అందించనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వానికి భయపడకుండా పార్టీ కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
2029లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, 2029లో వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థుల విజయానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.టి. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్ఈసీ మెంబర్ గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర వక్కలిగ అధ్యక్షుడు రంగే గౌడ్, జి.బి. శివకుమార్, సత్యనారాయణ, భారతి రెడ్డి, వివిధ మండలాల కన్వీనర్లు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జనసేన పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కదిరి ఇంచార్జీ భైరవ ప్రసాద్.




**పుట్టపర్తి , డెస్క్, సెప్టెంబర్ 15 తెలుగు స్వరం,** కదిరి నియోజక వర్గం తనకల్లు మండలం ఐ.చెక్కవారి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జీ భైరవ ప్రసాద్ మరియు నియోజక వర్గ నాయకులు. జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు 2014లో పార్టీ స్థాపించి గత వైసీపీ పార్టీ సృష్టించిన అడ్డంకులను ,ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రతిపక్షం ఓటు చీలకూడదని అధికారగర్వంతో విర్రవీగుతున్న జగన్ రెడ్డిని అదఃపాతాళానికి అణచివేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 164 స్థానాల్లో గెలిచి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడటంలో కీలపాత్ర పోషించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని విశ్వాసం నుంచి వికాసం వైపు అడుగులు వేపిస్తూ నేడు దేశం కీర్తించదగిన ప్రజా నాయకుడుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి గ్రామాలను అభివృద్ధి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని ఈ దేశం బాగుండాలి అంటే మొదట గ్రామాలు సుభిక్షంగా ఉండాలని డోలీల మోత నుంచి విముక్తి కల్పించే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు , త్రాగునీరు , విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించడంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ మంత్రిగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు , వృద్ధులు , యువకులు ఆలోచన చేసి ఎన్డీఏకూటమి అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ గారు ఆశించిన గ్రామ స్వరాజ్య అభివృద్ధికి తోడ్పాటు అందించి ఆశీర్వదించాలని ఇటువంటి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ప్రతి గ్రామంలోజరగాలని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డి.చెక్కవారిపల్లి జనసేన పార్టీ నాయకులకు , కార్యకర్తలకు , వీరమహిళలకు మరియు సహకరించిన గ్రామ ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు భైరవ ప్రసాద్ గారు తెలిపారు.
జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ముగిసిన అనంతరం పలువురు పవన్ కళ్యాణ్ గారి ప్రజా పాలనను మెచ్చి పార్టీలో చేశారు వీరికి భైరవ ప్రసాద్ గారు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానం పలుకుతూ మీ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భైరవ ప్రసాద్, కె.విరమణ, మేకల చెరువు చౌదరి , కొట్టే అశ్వర్థ , పలవర శ్రీనివాసులు , అమర్ కార్తికేయ,పాతర్లపల్లి శ్రీనివాసులు,ఫయాజ్,రామ్మోహన్, నవీన్, కాయల చలపతి,లక్ష్మణ కుటాల,ఇర్ఫాన్ ,బక్కసం నవీన్, ఈటీ లోకేష్ , కాకర్ల రామచంద్ర , అంజిబాబు, ఖాసీం,రఘునాథ్ మరియు మండల నాయకులు , నియోజక వర్గ నాయకులు పెద్దలు , మహిళలు , యువకులు పెద్దయెత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

## డబ్బు కళాకారుల పెన్షన్ గడువు పొడిగించాలి.




**మడకశిర, సెప్టెంబర్ 15( తెలుగు స్వరం):** డబ్బు కళాకారుల పెన్షన్ దరఖాస్తుల గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కే.ఏ. రామాంజనేయులు, యోగానంద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో డబ్బు కళాకారులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డప్పు కళాకారులకు పెన్షన్ మంజూరు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే దరఖాస్తులకు కేవలం ఎనిమిది రోజుల గడువు ఇవ్వడం, అందులో మూడు రోజులు సెలవులు రావడంతో లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. పెన్షన్ కోసం 8 నుంచి 10 రకాల ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉండటంతో చదువులేని నిరుపేద కళాకారులు వాటిని సకాలంలో సమకూర్చుకోలేకపోతున్నారని తెలిపారు. దీంతో అర్హత ఉన్న పలువురు పేదలు పెన్షన్ కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించేలా దరఖాస్తుల గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం నాయకులు రామప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి టి.ఆర్. అంజి, బి.ఆర్. హనుమంతప్పతో పాటు పలువురు డబ్బు కళాకారులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి నీరు ఎక్కడ?

**అమరాపురం సెప్టెంబర్ 15: తెలుగు స్వరం,**




మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా విరివిగా విగ్రహాలను మంట పాలను ఏర్పాటు చేసి అందులో ఉంచి సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అయితే ఇంతవరకు వర్షం కురువకపోవడంతో చెరువులు, బావులు, గుంతలు,కాలువలో నీరు లేక ఎండిపోయిన విషయం అందరికీ తెలిసినదే, విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో కనీసం ట్యాంకర్ల ద్వారా నీటిని ఆయా గుంతల్లో నిలువ చేస్తామంటే బోర్ల సైతంనీరు లేక ఇంకిపోయింది బోరు బావిలోనీరు రాలేక ప్రజలు రైతులు విలవిలలాడుతున్నారు. కనీసం గ్రామీణ ప్రాంతంలో తాగునీరు లేక మహిళలు ఖాళీ బిందెలతో నాయకులను అధికారులను నిలదీస్తూ మాకు నీరు కావాలంటు ప్రతినిత్యం నిరసన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాగుట నీరు లేకపోతే వినాయక విగ్రహాల నిమజ్జనం కు నీరు ఎక్కడ అంటూ ఆయా గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. నిమజ్జన సమయానికైనా వర్షం వస్తుందో లేదో అని ప్రజలు వేచి చూస్తున్నారు.

## మావుటూరులో రోడ్డు, డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**పెనుకొండ సెప్టెంబర్ 15 తెలుగు స్వరం:** పెనుకొండ మండలం మావుటూరు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద దశాబ్దాలుగా రోడ్డు సదుపాయం లేక బురదమయంగా మారడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్లగా, ఆమె తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అలాగే గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తున్న విషయాన్ని గుర్తించి డ్రైనేజీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి సవిత ఆదేశాల మేరకు టీడీపీ మండల నాయకులు, గ్రామపంచాయతీ నాయకులు మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ రూరల్ కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, కేశవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కదిరి కొండపైశ్రీ వారి స్తోత్రాద్రి గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తాదులు...



**పుట్టపర్తి డెస్క్, సెప్టెంబర్ 15 తెలుగు స్వరం,** శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు మొదటగా కదిరి కొండపై పాదం మోపిన పర్వతం కావడం ఇక్కడ శ్రీ వారు కాటమ రాయుడుగా కొండల శ్రీలక్ష్మనారసింహుడుగా చెంచు లక్ష్మీ సమేతంగా



కొలువై భక్తులు తలచినంతనే కోర్కెలు నెరవేర్చే దైవంగా వెలిశారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ప్రతి నెలా శ్రీ వారి జన్మ నక్షత్రం సందర్భంగా స్వాతి నక్షత్రం రోజున అర్చకులు స్తోత్రాద్రికి ప్రత్యేక హారతి ఇచ్చిన అనంతరం భక్తాదులు హరినామ కీర్తనలతో గోవింద నామస్మరణతో పెద్దయెత్తున స్తోత్రాద్రి గిరిప్రదక్షిణలో పాల్గొంటున్నారు.శ్రీవారి స్తోత్రాద్రి గిరిప్రదక్షిణలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం కదిరి పట్టణ ప్రముఖులు పచ్చి పులుసు నరేంద్ర బాబు మరియు వారి సతీమణి పచ్చి పులుసు హరి కృప వారి కుటుంబ సభ్యులు మంగళవారం
కదిరి కొండ వద్ద అల్పాహార వితరణ సదుపాయం కల్పించారు.
ఆలయ అధికారులు భక్తులకు శ్రీ వారి ఆలయం నుంచి ప్రసాదం శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ ప్రభుత్వ అధికారులు , ప్రజా ప్రతినిధులు , శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అధికారులు స్పందించి రహదారి నిర్మాణ పనులు సాధ్యం అయినంత తొందరగా పూర్తి చేసి గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని శ్రీవారి భక్తులు , శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు కోరుకుంటున్నారు.

## గణనాధునికి ఘన పూజలు..

**పుట్టపర్తి, డెస్క్ :** ప్రతి ఏటా ఆనవాయితీగా వచ్చేవినాయక చవితి పండగ గ్రామీణ ప్రాంత ప్రజలు మూడు రోజులు పాటు గణనాథునికి ఘన పూజలు జరిపి స్వామివారి ఆశీస్సులు పొందుతారు. గణనాథుని విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి ప్రజలు




ప్రత్యేక అర్చకులచే పూజలు చేసి ప్రజలందరికీ దర్శన భాగ్యం కల్పిస్తారు. గణనాథునికి ఇష్టమైన తిండి పదార్థాలను సమర్పిస్తారు. ఈ సందర్భంగా నంబుల పూలకుంట మండలంలో ఈ ఎడాది గ్రామాలలో 101 గణనాథుని మండపాలు ఏర్పాటు చేసి గణనాథునికి ఘన పూజలు ప్రజల నిర్వహించారు. గ్రామాల్లో గణనాథుని మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మద్యం సేవించి దుర్భాసలాడడం అలాంటి ఎక్కడా జరగకుండా ఎస్సై విష్ణుమూర్తి ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు. దీంతోపాటు డీజేలు ఏర్పాటుపై పర్యవేక్షించి డీజిలు. కూడా ఎక్కువ శబ్దం లేకుండా ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరిగేలా చూస్తామని ఎస్సై తెలిపారు. నంబులపూల కుంటలో పీర్ల చావిడి వద్ద, పెడపల్లి రోడ్డు, బక్కిరెడ్డి వీధి, కేజీబీవీ పాఠశాల సమీపంలో, ఏర్పాటైన గణనాథుని మండపాల వద్ద ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు. యువత, చిన్నపిల్లలు మండపాల వద్ద నృత్య ప్రదర్శనలు చేశారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఫెడరేషన్ లక్ష్యం

**-- ఎపిడ్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు కే.పోతులయ్య**

**-- మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**సోమందేపల్లి సెప్టెంబర్ 15 తెలుగు స్వరం:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఎపిడ్యూజేఎఫ్ లక్ష్యం అని ఎపిడ్యూజేఎఫ్ పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కే.పోతులయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్



సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకరుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని అక్రిడేషన్, గృహ నిర్మాణం, తదితర విలేకరులకు సంబంధించిన పథకాలను అందరికీ అందే విధంగా చూస్తామని తెలిపారు.

**మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

ఎపిడ్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు పోతులయ్య, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సోమందేపల్లి మండల ఫెడరేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ గౌరవాధ్యక్షులు గా ఏ.వాసుదేవ, అధ్యక్షులుగా పి. రవీంద్రబాబు, ఉపాధ్యక్షులు దొరగారి మారుతి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా మంజునాథ శెట్టి, కార్యదర్శి మనోహర్, కోశాధికారి వడ్డే కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన రెడ్డి, శ్రీనివాసులు, సాయి ప్రసాద్, శివ, వడ్డే శ్రీనివాసులు, కడపల్లి శ్రీనివాసులు, కడపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోండి

**-- సీడీపీఓ శాంత లక్ష్మీ**



**సోమందేపల్లి సెప్టెంబర్ 15 తెలుగు స్వరం:** పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కేతగాని చెరువు లో 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా మేరకు సూపర్వైజర్ శుభారాణి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనానికి ప్రతిరోజు వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం ఎంతో అవసరం ధాన్యాలు పప్పులు ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు గుడ్లు,చిరుధాన్యాలు వేరుశెనగ నువ్వులు స్థానికంగా లభించే ఆహార పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలన్నారు. తగినంత ప్రోటీన్ ప్రాముఖ్యత ప్రోటీన్ పిల్లల శారీరక ఎదుగుదల కండరాల అభివృద్ధి రోగ నిరోధక శక్తి మరియు సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని అక్కడ హాజరైన లబ్ధిదారులకు తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం పిల్లలు గర్భిణీలు మరియు బాలింతలకు పోషకాహారం అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందించే గుడ్లు, పాలు బాలా మృతం బాల సంజీవిని కిడ్స్ వంటి పోషక పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి కుటుంబంలోను వైవిధ్యమైన సమతుల్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజు తీసుకునేలా ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని లబ్ధిదారులు కమ్యూనిటీతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయినులు శాంతి అనసూయ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లిదండులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881